


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 425 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 25 మే 2025 | వెల : 4/-


# గులాబీలో కోవర్టులు?

కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి

తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు

అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్

అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు.

పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని? వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది.





## చల్లని కబురు..

- కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు
- ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటన
- నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం
- కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

- రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి ఆర్థిక, కేబినెట్ అనుమతులు
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో భూసేకరణకు 50 శాతం వరకు తెలంగాణ ప్రభుత్వం కూడా భరించడానికి సిద్ధంగా ఉంది
- సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలి



ఢిల్లీ

నీతి ఆయోగ్ భేటీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం ప్రత్యేకంగా కలిశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో రెండో దశకు కేబినెట్ అనుమతికి అవసరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని, పట్టణాభివృద్ధి శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి ఆర్థిక, కేబినెట్ అనుమతులు ఇవ్వాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ఉత్తర భాగంతో పాటు.. దక్షిణ భాగానికి కూడా ఏకకాలంలో - మిగతా3లో




## బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది

- కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించింది
- బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి
- కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు.

ఢిల్లీ

బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించిందన్నారు. ఇంట్లో కంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతమవుతున్నారంటూ చెప్పుకొచ్చారు. కవిత ఎపిసోడ్ - మిగతా3లో



## విండోషేడ్స్ మూసి ఉంచాలి

- వాణిజ్య విమానాలకు డీజీసీఏ కీలక సూచన
- మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలి
- విమానం టేకాఫ్ అయిన తర్వాత 10వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఆ నిబంధన వర్తిస్తుంది.

## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి.. ఆసుపత్రుల్లో హైఅలర్ట్

- జేఎన్.1 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1
- ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసులు నమోదు
- తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు.



## అంతర్గత విషయాలు..

### అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది

- పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదు
- తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంది
- పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చు
- సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయటపడతారు
- పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

# 200 మంది ఉగ్రవాదుల్ని లేపేశారు..

# మహిళా పైలట్లకు బిగ్ సెల్యూట్!

పహల్గాం దాడితో అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పింది భారత్. 9 ఉగ్రస్థావరాలపై అటాక్ చేసి 100 మందికి పైగా టెర్రరిస్టులను మట్టుబెట్టింది. ఆ తర్వాత ఎదురుదాడికి దిగిన పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించారు మన సైనికులు. డ్రోన్లు, క్షిపణులతో పాక్ ఆర్మీ పోస్టులు, ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. దీంతో భయపడ్డ పాక్.. కాల్పులు ఆపండి మహాప్రభో అంటూ కాళ్ల బేరానికి వచ్చింది. ఇప్పుడు ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిందని చాలా మంది అనుకుంటున్నారు. అయితే మన సైనికుల వీరగాథలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. మే 7వ తేదీన జరిపిన దాడిలో భారత మహిళా పైలట్లు ఏకంగా 200 మందికి పైగా టెర్రరిస్టులను లేపేశారని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరిలో 170 మంది టెర్రరిస్టులు, 42 మంది శత్రుదేశ సైనికులు ఉన్నట్లు స్పష్టం చేశాయి.

**వారిదే ప్రధాన పాత్ర!**



పాకిస్థాన్‌లోని కీలక ఉగ్రస్థావరాలు ముఖ్యంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ టెర్రర్ క్యాంప్ పూర్తిగా ధ్వంసమైందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాది మౌలానా మసూద్ అజహర్ కుటుంబంలోని చాలా మంది హతమయ్యారని పేర్కొంది. ఈ వైమానిక దాడుల్లో భారత మహిళా పైలట్లు కీలక పాత్ర పోషించారని వివరించింది. బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పని చేశాయని స్పష్టం చేసింది. మే 7న జరిపిన దాడులతో పాటు మే 9, 10 తేదీల్లో పాకిస్థాన్‌లోని సర్గోదా, రహీం యార్ ఖాన్, నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌లపై జరిపిన దాడుల్లోనూ భారత మహిళా పైలట్ల పాత్ర ఎంతో కీలకమని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో మహిళా పైలట్ల మీద ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. వారికి బిగ్ సెల్యూట్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. ఇదీ ఇండియా పవర్ అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని అధికారిక వర్గాలు చెప్పాయి. భద్రతా బలగాలు ఇంకా హైఅలర్ట్‌లో ఉన్నాయని వెల్లడించాయి.

# ట్రంప్.. మరో షాక్...

## 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలు మూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుం టుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదు లపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరో పించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవి ద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.



## అయోధ్యలో వేగంగా రామమందిర పనులు

# సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి

**లక్నో :** అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్భార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు.ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రా రంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతా యి. ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడు కుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరు వాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవు తుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవు తుంది.దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.



## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి..

## ఆసుపత్రుల్లో హైఅలర్ట్



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనావైరస్ మరోసారి విజృంభిస్తోంది. ఈసారి కొత్త ఉపరకాల రూపంలో కలకలం సృష్టిస్తోంది. దాదాపు.. ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసులు నమోదు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా గ్రామీణేతర ప్రాంతాల్లోనే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. జేఎన్.1 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1 భారత్‌లో వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కొత్త కేసులు వెలుగు చూశాయి. ఏడాదిన్నర తర్వాత ఒడిషాలో కొత్త కేసు నమోదుకాగా, రాజధాని రీజియన్‌లో మూడేళ్ల తర్వాత కోవిడ్ కేసులు అత్యధికంగా నమోదు అయ్యాయి. కేరళలో గరిష్టంగా 273 కోవిడ్ కేసులు, కర్ణాటకలో 35, మహారాష్ట్ర ముంబైలో 95.. థానేలో 10, ఢిల్లీలో 23 కేసులు రికార్డయ్యాయి.

తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు. అదే సమయంలో కేంద్ర ఆరోగ్య శాఖ కూడా రాష్ట్రాల కోసం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) జేఎన్.1 వేరియంట్‌ను దాని వేగవంతమైన వ్యాప్తి కారణంగా 'వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్'గా వర్గీకరించింది. కానీ, ప్రస్తుతానికి 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా ప్రకటించలేదు. మరోవైపు.. శరవేగంగా కొత్త వేరియెంట్లు వ్యాప్తిస్తున్నప్పటికీ.. లక్షణాలు మాత్రం స్వలంగానే ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కొత్త ఉపరకాల లక్షణాలు సాధారణంగా గతంలోని ఒమిక్రాన్ వేరియంట్ల మాదిరిగానే ఉంటున్నాయి. గొంతు నొప్పి, తేలికపాటి దగ్గు, అలసట, జ్వరం వంటివి ప్రధాన లక్షణాలుగా కన్పిస్తున్నాయి. అయితే, డెల్టా వంటి పాత వేరియంట్లలో కనిపించిన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడినవారిలో అంతగా కనిపించడం లేదని వైద్యులు చెబుతున్నారు.

**భారీగా పెరుగుతున్న కరోనా, దేశంలో పెహైఅలర్ట్..**

**ఆస్పత్రుల్లో హైఅలర్ట్**

కోవిడ్ బారినవారు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారని ఇండియా కరోనా ట్రాకర్ ఆధారంగా.. ఇండియా టుడే తన కథనంలో పేర్కొంది. హైదరాబాద్(తెలంగాణ)లో పేషెంట్ల కోసం ముందస్తుగా పరీక్ష చేసుకున్న ఓ వైద్యుడికి కోవిడ్ నిర్ధారణ అయ్యింది. అయితే ఆయన స్వల్ప జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత వైరస్ వ్యాప్తితో లక్షణాలు స్వలంగా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికీ.. ముందస్తు జాగ్రత్తగా పలు రాష్ట్రాలు కోవిడ్-19 మార్గదర్శకాలను జారీ చేశాయి. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, శుభ్రత.. వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరుతున్నాయి. ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్, మందులతో ప్రత్యేక వార్డులను సిద్ధం చేస్తున్నాయి. అయితే అధిక ప్రమాదం ఉన్నవారు (వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు) బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## చల్లని కబురు..




తిరువనంతపురం: దేశంలో రైతులకు శుభవార్త. నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. సాధారణం కన్నా 8 రోజులు ముందుగానే ఈ రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రుతు పవనాల ఎఫెక్ట్‌తో కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీంతో, మున్సిపల్ శాఖ సిబ్బంది రోడ్లపై విరిగిపడిన చెట్లను తొలగిస్తున్నారు.

## పాక్ సరిహద్దుల్లో విండోషేడ్స్ మూసి ఉంచాలి..

## కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో, మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత సరిహద్దుల వద్ద విమానాల టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్‌ను మూసివేయాలని వాణిజ్య విమానాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శనివారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. కిటికీలను వస్త్రంతో మూసి ఉంచటాన్ని విండో షేడ్స్ మూసి వేయడంగా వ్యవహరిస్తారు. విమానాలు 10 వేల అడుగుల పైకి వెళ్లేంత వరకూ, ల్యాండింగ్ సమయంలో అంతే ఎత్తుకు దిగిన తర్వాత ఈ నిబంధన వర్తిస్తుందని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ కిటికీలకు మాత్రం ఈ నిబంధన వర్తించదని డీజీసీఏ ఆ ఆదేశాల్లో పేర్కొంది. విమానాల్లో రాకపోకలు సాగించే సమయంలో సైనిక స్థావరాల వద్ద ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులను అప్రమత్తం చేయాలని కూడా డీజీసీఏ కోరింది. సెక్యూరిటీ ప్రోటోకాల్ దృష్ట్యా ఈ చర్యలు అనివార్యమని, వీటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన లీగల్ చర్యల గురించి కూడా ప్రయాణికులకు వివరాలించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టం చేసింది. డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్‌ల నుంచి ఆపరేట్ చేస్తున్నప్పుడు సిబ్బంది భద్రత, సెక్యూరిటీ రిస్క్‌పై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను అమలు చేయాలని ఆపరేటర్లకు డీజీసీఏ సూచించింది. ఆపరేషన్ సేఫ్టీతో పాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణ పరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకు తాజా చర్యలు ఉపకరిస్తాయని పేర్కొంది. ముఖ్యంగా లెహ్, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నల్, జోథ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలి, మహరాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లోహెగావ్, గోవా (డాబోలిమ్), వైజాగ్‌లోని విమానాశ్రయాలు కచ్చితంగా ఈ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలిపింది. ఇండియా, పాక్ ఉద్రిక్తతల నడుమ పలు సెన్సిటివ్ ఎయిర్ బేస్‌లతో సహా నార్త్, సెంట్రల్, వెస్ట్రన్ ఇండియాలోని 32 విమానాశ్రయాలను ఇటీవల కొద్దికాలం మూసి ఉంచారు. అయితే ఇప్పుడు ఫ్లయిట్ ఆపరేషన్లు పునరుద్ధరించినప్పటికీ భద్రతా ఆందోళనలు కొనసాగుతున్నాయి.

# అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది



**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, భారాస అధ్యక్షుడు కేసీఆర్‌కు కవిత లేఖ రాయడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చని తెలిపారు. "అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు. సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయటపడతారు"అని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. అధిష్ఠానానికి డబ్బులు ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పదవిని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మాటల సీఎం కాదని, మూటల సీఎం అని విమర్శించారు. "రేవంత్‌రెడ్డికి దిల్లీలో ఇద్దరు బాస్‌లున్నారు. ఒకరు రాహుల్ గాంధీ, మరొకరు మోదీ. ఈడీ ఛార్జిషీట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పేరు ఉంది. దీనిపై రేవంత్, రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించట్లేదు? ఈడీ ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి. గతంలో ఆరోపణలు వచ్చిన సీఎంలు, కేంద్రమంత్రులు పదవుల నుంచి తప్పుకొన్నారు. గత మేలో తెలంగాణలో ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మరి దానిపై విచారణ ఎందుకు చేయట్లేదు? సీఎం రేవంత్‌రెడ్డిని కాపాడుతున్నది కేంద్ర ప్రభుత్వమే. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా చేసిన అప్పులు ఎక్కడికి వెళు _న్నాయి?"అని ప్రశ్నించారు.

**రేవంత్ రాజీనామా చేయాల్సిందే..**
**బీజేపీ నేతలెందుకు స్పందించరు: కేటీఆర్**

నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు బట్టబయలైంది. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ సీఎం పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. హస్తిన పెద్దల కాళ్లు పట్టుకోవడానికే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. బీజేపీ నాయకత్వం కాంగ్రెస్ నేతలను కాపాడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'ఓటుకు నోటు కుంభకోణం ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు తెలంగాణ ఏటీఎంలా మారిపోయింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు పంపిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. పీసీసీ పదవి కోసం రేవంత్ రూ.50 లక్షలు ఇచ్చారని కాంగ్రెస్ నేతలే ఆరోపణలు చేశారు. ఇప్పుడు సీటుకు రూట్ కుంభకోణం బయటపడింది. రేవంత్ రెడ్డి వైఖరితో దేశవ్యాప్తంగా తెలంగాణ పరువు పోయింది. నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు బట్టబయలైంది. రేవంత్ రెడ్డితో రాజీనామా చేయించి నిష్పక్షపాతంగా విచారణ చేయించాలి. రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారో అర్థమవుతోంది. హస్తిన పెద్దల కాళ్లు పట్టుకోవడానికే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. ఢిల్లీ బాసులకు రేవంత్ రెడ్డి వేల కోట్లు చందాలు ఇస్తున్నారు. లీడర్లు, కాంట్రాక్టర్లతో రేవంత్ దందాలు చేశారు. రేవంత్ జపాన? పర్యటనపై మాకు అప్పుడే సందేహాలు వచ్చాయి. యంగ్ ఇండియా పేరుతో దందా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో భారీ వసూళ్లను పాల్పడ్డారు. రేవంత్ రెడ్డి వ్యవహారంలో రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ సీఎం పదవి నుంచి తప్పుకోవాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి రేవంత్‌ను తప్పించాలి. మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేస్తే ఇప్పటి వరకూ బీజేపీ నేతలు స్పందించలేదు. వాల్మీకి స్కాంపై నోరు మెదపరు. సివిల్ సప్లయ్ స్కాంపై ఎలాంటి చర్యలు లేవు. బీజేపీకి నిజాయితీ ఉంటే ఈ స్కాంలపై స్పందించాలి. తెలంగాణలో ఎవరు ఎవరితో కుమ్మక్కు అవుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. గవర్నర్‌ని కలిసి సీఎం అవినీతిపై చర్యలకు డిమాండ్ చేస్తాం. నెల రోజుల్లో చర్యలు తీసుకోకుంటే మా పార్టీ కార్యచరణ తీసుకుంటాం అని హెచ్చరించారు. ల యడ్యూరప్పపై విమర్శలు వస్తే రిజైన్ చేయాలని కర్ణాటక కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయలేదా?. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని అందరికీ తెలుసు. డీకే శివకుమార్‌ను తొలగించాలని కర్ణాటకలో బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కానీ, తెలంగాణలో మాత్రం బీజేపీ నేతలకు ఏమైంది?. హెరాల్డ్ కేసుపై రేవంత్ ఎందుకు స్పందించలేదు?. బీజేపీ నాయకత్వం కాంగ్రెస్ నేతలను కాపాడుతోంది. బీజేపీ నేతలకు దమ్ముంటే రేవంత్ వ్యవహారంపై వెంటనే స్పందించాలి' అని డిమాండ్ చేశారు.

# గులాబీలో కోవర్టులు?

**హైదరాబాద్ :** పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని? వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది. "ఎల్కతుర్తి సభ తర్వాత రెండు వారాల క్రితం పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశా. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు. కేసీఆర్ కుమార్తైనైన నేను రాసిన లేఖ లీక్ అయింది. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నా పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి? నా లేఖ లీక్ వెనుక ఎవరో ఉండి ఉండొచ్చు"? ఇవి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన తాజా వ్యాఖ్యలు?! లేఖ రాసింది నిజమేనని స్పష్టం చేసిన ఆమె?. పార్టీలో కోవర్టులు ఉన్నారని? కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నా యని ఆరోపించారు. అయితే కవిత చేసిన ఈ వ్యాఖ్యలు? పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావటం లేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లేఖ లీక్ వెనక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కవిత చేసిన ఈ ఆరోపణలతో అనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. అసలు కవిత లేఖను నేరుగా కేసీఆర్ కు ఇచ్చారా?? లేక ఎవరితోనైనా పంపారా..? అన్న ప్రశ్న ప్రధానంగా తెరపైకి వస్తోంది. అంతేకాదు రాసిన లేఖ కేసీఆర్ కు చేరినప్పటికీ? బయటికి లీక్ చేసిందెవరు?? చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్న చర్చ జరగుతోంది.పార్టీ అధినేతకు సొంత కుమార్తె కవిత అంతర్గతగా రాసిన లేఖ బయటికి రావటమంటే చిన్న విషయం కాదు. ఇదే అనుమానాన్ని కూడా కవిత కూడా వ్యక్తం చేశారు. తనకే ఇలాంటి పరిస్థితి ఉంటే? మిగిలిన వారి పరిస్థితేంటి అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని ముందుగానే చెప్పానని?అందులో భాగంగానే ఇదంతా జరిగిందని కూడా వ్యాఖ్యానించారు. లేఖ బహిర్గతం కావడంపై పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమంటూ హితవు పలికారు.సొంత పార్టీలోని నేతలే కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించటం సంచలనంగా మారింది. అంతే కాదు కేసీఆర్ చుట్టు కొన్ని దెయ్యాలున్నాయని అన్నారు. ఈ కామెంట్స్ పార్టీలో ప్రకంపనలు సృషిస్టున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత? కేసీఆర్ ఫామ్ హౌస్ కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. సందర్భాన్ని బట్టి తెలంగాణ భవన్ లేదా నందినగర్ లోని తన నివాసానికి వస్తున్నారు. పైగా కేసీఆర్ చుట్టూ అతికొద్ది మంది నేతలే ఉంటారు. వీరిలో పార్టీలోని నేతలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. వీరిలో ఎవర్నీ ఉద్దేశించి? కవిత వ్యాఖ్యలు చేశారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది.తాజా పరిణామాల నేపథ్యంలో కవితపై నిజంగానే సొంత పార్టీ నేతలు కుట్ర చేశారా?? అన్న చర్చ గట్టిగా జరుగుతోంది. కవిత ఆరోపిస్తున్నట్లు కేసీఆర్ చుట్టు ఉన్న దెయ్యలెవరు..? లేఖను బయటపెట్టిన కోవర్టులెవరు..? కవితను టార్గెట్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. కవిత వ్యాఖ్యల నేపథ్యంలో? గులాబీ బాస్ కేసీఆర్ రియాక్షన్ ఎలా ఉండబోతుందనేది కూడా ఉత్కంఠను రేపుతోంది?! కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగానే ఉంది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా కాకుండా?. కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక తెలంగాణ సాధించుకోలేపకపోయామంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.కొద్దిరోజుల కిందట మీడియాతో మాట్లాడిన కవిత? తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని? టైమ్ వచ్చినప్పుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత?. పార్టీలోని ఒక్కరిద్దరూ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారని తెలుస్తోంది..!ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేస్తున్న వ్యాఖ్యలతో పాటు తాజాగా లేఖ లీక్ వంటి అంశాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది?! ఏది ఎలా ఉన్నా తమ నాయకుడు కేసీఆరే అని? ఆయన నాయకత్వమే తెలంగాణకు మేలు జరుగుతుందనే విషయం స్పష్టం చేయటంతో?ఆమెకు మరో ఆలోచన లేదనే విషయం కూడా చెప్పకనే చెప్పేసింది?!

# పాపం.. జీవనరెడ్డికి కష్టాలు

**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డికి కష్టాలు ఇప్పట్లో తొలిగేటట్లు కనిపించడం లేదు. జీవన్ రెడ్డికి పదవులు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఆయన పార్టీలో కామ్ గా కూర్చుని ఉండే అవకాశాలు కూడా అంతే కనిపించడం లేదు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకే ఇది పరిమితమయిందనుకుంటే పొరపాటు. అసలు సీనియర్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయా? అన్న అనుమానం జీవన్ రెడ్డిని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సుదీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన ఈ నేతను ఇలా చులకన చేసిచూడటమేంటన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా కనిపిస్తున్నాయి... సీనియర్ నేత జీవన్ రెడ్డి గతంలో తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంత ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారో అర్థమవుతం?ది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది. పార్టీ తనకు అన్యాయం చేస్తుందన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది. నాడే రాజీనామాకు సిద్ధపడిన జీవన్ రెడ్డి హైకమాండ్ పెద్దలు సముదాయించారు. ఢిల్లీపెద్దలు ఫోన్ చేసి మరీ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దంటూ నచ్చచెప్పారు. తనకు కేబినెట్ లో స్థానం లభిస్తుందని భావించినా పార్టీ హైకమాండ్ కానీ, ఇక్కడ నేతలు కానీ పట్టించుకోక పోవడం జీవన్ రెడ్డిని మనస్తాపానికి గురి చేసినట్లయింది. పార్టీలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. అదే సమయంలో జగిత్యాలలోనే ఉంటూ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయినట్లే కనపడుతుంది.. బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ అందులో నిజం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ లోనే ఉంటూ తేల్చుకోవడానికి జీవన్ రెడ్డి సిద్ధమయ్యారని కనిపిస్తుంది. ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి జీవన్ రెడ్డి కొన్ని వినతి పత్రాలు ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని తీసుకున్న పొంగులేటి జీవన్ రెడ్డిని ఆలింగనం చేసుకునేందుకు ప్రయత్నించగా జీవన్ రెడ్డి సున్నితంగా తప్పుకున్నారు. "ఇది మీ ప్రభుత్వం అని, మీరు పాలించుకోండి" అంటూ జీవన్ రెడ్డి అక్కడి నుంచి కామ్ గా వెళ్లిపోయారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశమైంది

## 'బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది'

-మొదటిపేజీ తరువాయి

డైవర్ట్ చేసేందుకే తమపై ఆరోపణలు చేశారన్న మహేష్ గౌడ్.. పది సంవత్సరాల బీఆర్ఎస్ తప్పిదాలను కవిత ఎత్తి చూపిందన్నారు. బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు. బీఆర్ఎస్‌కు, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో అదను కోసం హరీష్ రావు ఎదురుచూస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారు" అంటూ మహేష్ గౌడ్ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలి. పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే.. కవిత జెండా ఎగరవేసినట్లు అర్థమవుతుంది. భవిష్యత్తు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదు" అంటూ మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి



అనుమతుల ప్రక్రియ పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో భూసేకరణకు 50 శాతం వరకు తెలంగాణ ప్రభుత్వం కూడా భరించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డుకు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ నిర్మాణానికి కూడా సహకరించాలని కోరారు. హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేసే డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానిస్తూ.. గ్రీన్ ఫీల్డ్ రహదారితో పాటు... గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ కూడా మంజూరు చేయాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలని ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌కు అనువైన, అవసరమైన భూమి తెలంగాణలో ఉందని, నైపుణ్యమైన మానవ వనరులు కూడా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమని వివరించారు. రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగ, ఎంఎస్ఎంఈలో ప్రాజెక్టులు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఇందుకు అవసరమైన అనుమతులు వేగంగా ఇచ్చేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. వచ్చే ఏడాది డిఫెన్స్ ఎక్స్‌పోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ప్రధానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రక్షణ రంగ ఎంఎస్ఎంఈలకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

**ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశం..**

ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశం రేపు (ఆదివారం) జరుగనుంది. అశోకా హొటల్‌లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఈ సమావేశం జరుగనున్నది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్‌తో సహా పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొననున్నారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటంతో ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశానికి తాను హాజరుకావడం లేదని బీజేపీ పెద్దలకు సీఎం చంద్రబాబు సమాచారం ఇచ్చారు. ప్రధాని మోదీ మూడో టర్మ్‌లో ఎన్డీఏ ఏడాది పాలన, ఆపరేషన్ సిందూర్, దేశభద్రత , కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు

## కాంగ్రెస్ నాయకులకు వివిధ ప్రతి ఆహ్వాన పత్రిక అందజేత..



**శివంపేట,మే24 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గురు పీఠ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు కలిసి నర్సాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించడం జరిగింది.విగ్ర ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రాజిరెడ్డి,రెడ్డిపల్లి ఆంజనేయులు,సుహాసినిరెడ్డి,పులిమా పులిమామిడి నవీన్ గుప్తా,కొడకంచి సుదర్శన్ గౌడ్,కములయ్య గారి వెంకటేష్‌లు ఉన్నారు.గూడూరు ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గౌడ్‌ని ప్రత్యేకంగా అభినందించారు.ఇటువంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి రావడం అనేది అదృష్టం ఉండాలని ఈ కార్యక్రమానికి తప్పకుండా వస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.

# సంపాదకీయం

## నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?

భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు 7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు 32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం 2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%ౌ%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ౌ%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు. 2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి 6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? 2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది. దేశ జనాభాలో 50 శాతం 24 ఏళ్ల లోపువారు. 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారు. జనాభా సగటు వయస్సు 27.5 సంవత్సరాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చూసినట్లయితే ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉపాధి దాదాపు సున్నా. ప్రభుత్వం సంవత్సరానికి ఉద్యోగ అవకాశాల సంఖ్యను 45,500కు తగ్గించడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యను పెంచింది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచింది. నాలుగేళ్ల తర్వాత రిటైర్ అయిన అగ్నివీర్ లకు ఎటువంటి పెన్షన్ లభించదు. 4 సంవత్సరాల సర్వీస్ సమయంలో తమ నెలవారీ జీతం నుండి 30 శాతం చొప్పున పక్కన పెట్టిన రూ.5,04,000 (వడ్డీని మినహాయించి), ప్రభుత్వం నుండి రూ.6,67,000 పొందుతారు. నాలుగేళ్ల సర్వీస్ తర్వాత, 21-25 సంవత్సరాల మధ్య వయస్సులైన అగ్నివీర్‌లు ప్రతి సంవత్సరం 37,500 మంది తమ ఉద్యోగాలను కోల్పోయి మళ్ళీ ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారు. 25 సంవత్సరాల వయస్సులో ఉద్యోగం చేస్తూ మళ్ళీ నిరుద్యోగిగా మారడం, నెలవారీ ఆదాయం పూర్తిగా ఆగిపోవడం ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వున్న సమస్యలు. ఈ 4 సంవత్సరాలు వారికి చదువుకోవడానికి లేదా మరో ఉద్యోగానికి సిద్ధం కావడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఈ అగ్నిపథ్ సిబ్బంది అత్యంత పోటీ వాతావరణం వున్న ఉపాధి మార్కెట్‌లో కొత్త ఉద్యోగాలను పొందలేరని భావించవచ్చు. వాస్తవానికి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగ విరమణ చేసిన సైనిక సిబ్బందికి కేటాయించిన 92-95 శాతం స్థానాలు ఎల్లప్పుడూ ఖాళీగా ఉంటాయి. భర్తీ చేయబడవు. ప్రభుత్వం సైన్యం కోసం రిజర్వు చేసిన ఉద్యోగాలను తగ్గించాలన్న 'వ్యూహా'న్ని వేసినప్పుడు అగ్నివీర్ అనే ఈ నాలుగేళ్ల కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో నియమించడం చాలా కష్టం. ఈ విషయాన్ని పక్కన పెడితే, రిటైర్ అయిన వారికి ఆర్మీ ప్రదానం చేసే బ్యాచిలర్ డిగ్రీలను ఏ ప్రభుత్వమూ గుర్తించదు.

# పొగాకు రైతుల సాగుగాథలు



బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలో కౌలు రైతు ఆత్మహత్య! ముప్పాళ్ళ మండలంలో కౌలు రైతు ఆత్మహత్య! ఇంకొల్లు మండలంలో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం! ఎందుకిలా జరుగుతున్నది? సుమారు 90 నుండి 150 రోజులు కష్టపడి ఆటుపోట్లను తట్టుకొని పొగాకు పంట సాగు చేశారు. పంట వేయక ముందు వివిధ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో రైతాంగం చుట్టూ తిరిగి 'నల్ల బర్లీ వేయండి. గత సంవత్సరం రేటు ఇంకా రెండు మూడు సంవత్సరాలు ఉంటుంది' అని ప్రోత్సహించారు. ఫలితంగా పొగాకుతో పాటు ఇతర పంటలు వేసే రైతులు అన్నీ వదులుకొని నల్ల బర్లీ పొగాకు ఒక్కటే సాగు చేశారు. గత సంవత్సరం రేటు సంగతి పైవాడికెరుక. ఇప్పుడు ఎంతో కొంతకు కొనే నాథుడు కూడా లేడు. పైగా సంవత్సరం అంతా ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు, ఎరువులు, పురుగు మందుల షాపుల నుంచి అరువు తెచ్చిన రైతులు, కౌలు రైతులు చివరకు కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోతున్నారు. భార్య మెడలో బంగారాన్ని తాకట్టు పెట్టినా సరిపోక అప్పుల వారికి మొహం చూపించలేకపోతు న్నారు. కనీసం అడుగు ఆకు అమ్మయినా కూలి డబ్బులు తీరుద్దామంటే అది కూడా దారుణంగా ఉంది. అడుగు ఆకు కోస్తే క్వింటాకి రూ.5000 కూలి అయింది. ఆ అడుగు ఆకుని కంపెనీకి అమ్ముకుంటే కేవలం రూ.2500 వచ్చిందంటే పంట పండించడానికి అయిన ఖర్చు, కూలి కలిపి రాకపో యినా.. కూలీలకైన ఖర్చన్నా రాకపోగా అందులో సగం డబ్బు మాత్రమే వచ్చింది. వీటన్నింటి వలన ప్రత్యేకించి కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేడు రైతులు కేజీ పొగాకును 30 రూపాయల నుండి 100 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు. ఆ కేజీ పొగాకుతో కనీసం 1250 నుండి 2000 సిగరెట్ల వరకూ తయారవుతాయి. అంటే ఒక్కొక్క సిగరెట్టుకు 0.7 గ్రాముల నుండి ఒక గ్రాము వరకు పొగాకు వాడతారు. ఈ క్రమంలో కొంత వృధా అయినా తక్కువలో తక్కువగా సగటున 1250 సిగరెట్లు వస్తాయి. ఒక్కొక్క సిగరెట్టు సగటు ధర రూ.10 అనుకున్నా కేజీ పొగాకు ద్వారా ఉత్పత్తి అయిన 1250 సిగరెట్లను అమ్ముకుంటే కంపెనీకి రూ.12,500 వస్తాయి. రైతులకు పొగాకు కోసం రూ.30 నుండి రూ.100 పోతాయి. అంటే ఒక కేజీ పొగాకు ద్వారా రూ.12,400 ఆదాయం కంపెనీకి వస్తుంది. ఒక ఎకరాకు 12 నుండి 13 క్వింటాళ్ళు పొగాకు పండిస్తున్నారు. అంటే క్వింటా రూ.10,000 చొప్పున 12 క్వింటాళ్లు కొన్నారనుకుంటే రైతులకు రూ.1,20,000 వస్తున్నాయి. రైతు పెట్టిన పెట్టుబడి ఎకరాకు రూ.లక్ష 50 వేలు అయ్యింది. దాంతో రైతుకు ప్రతి ఎకరాకు రూ.30 వేల నుండి రూ.50 వేలు నష్టం వస్తుంది. అదే కంపెనీకి కేజీ పొగాకుతో చేసిన 1250 సిగరెట్లు అమ్ముకోవడం ద్వారా రూ.12,400 వస్తుంది. ఎకరా పొగాకు ద్వారా కంపెనీకి రూ.12 లక్షల 40 వేల ఆదాయం వస్తుంది. ఈ అంకెలు కొంచెం నమ్మడానికి కష్టంగా ఉంటుంది. కానీ ఐటిసి కంపెనీ అనేక వ్యాపారాలు చేస్తుంది. ఇంటర్నెట్‌లో లభించిన సమాచారం మేరకు 2024 సంవత్సరంలో కంపెనీ రూ.20 వేల 751 కోట్ల నికర లాభం పొందింది. ఆ కంపెనీకి రూ.91,826 కోట్ల విలువ గలిగిన స్థిరాస్తులున్నాయి. ఐటిసి కంపెనీ సీఈఓ జీతం నెలకు రూ.రెండు కోట్ల పైనే. అంటే గంటకు రూ.10 లక్షలు జీతం. మన రైతు సంవత్సరం అంతా ఎండనకా వాననకా ఆరుగాలం కష్టపడి పనిచేసినా ఆయన గంట జీతం అంత కూడా సంపాదించలేకపోతున్నాడు.

క్యాడ్బరీ పరిస్థితి కూడా అలాగే వుంది. నేడు అంతర్జాతీయ మార్కెట్లో కోకో గింజలు కేజీ రూ.800 నుంచి రూ.900 రూపాయలు తక్కువ కాకుండా కొంటున్నారు. కానీ మన రాష్ట్రంలో మాండలిస్ కంపెనీ ఈ కోకో గింజలను కేవలం 450 రూపాయలకే కొంటున్నది. ఒక కేజీ కోకో గింజల నుంచి 800 గ్రాముల కోకో నిబ్స్ వస్తాయి. 400 నుండి 500 గ్రాముల కోకో లిక్విడ్ వస్తుంది. వంద గ్రాముల కోకో చాక్లెట్‌లో 70 గ్రాముల కోకో పదార్థాలుంటాయి. వంద గ్రాములు కోకో లిక్విడ్‌తో పది చాక్లెట్లు వస్తాయి. అలాగే మిల్క్ షేక్ అయితే 12 నుంచి 16 ముక్కలు వస్తాయి. చాక్లెట్లు ఒక కేజీకి సుమారుగా 150 ముక్కలు వస్తాయి. అంటే తక్కువలో తక్కువ కంపెనీకి రూ.16 వేలు వస్తాయి. కానీ రైతుకి ఇస్తున్నది కేజీకి రూ.450 మాత్రమే. అంటే రైతుకిచ్చిన దానికి అదనంగా 40 రెట్లు లాభం కంపెనీకి వస్తుంది. మాండలిస్ కంపెనీ 2022-2023లో రూ.1176 కోట్ల నికర లాభం పొందగా, 2023-2024లో రూ.2020 కోట్ల నికర లాభాలు సంపాదించింది. ఆ కంపెనీ కూడా రూ.5.76 లక్షల కోట్ల విలువ కలిగిన ఆస్తులున్నాయి. ఈ కంపెనీ షేర్ విలువ కూడా 64.14 డాలర్లకు పెరిగింది. ఈ మధ్య కాలంలో చాక్లెట్ల ధర 22 శాతం నుండి 30 శాతం వరకు పెంచారు. క్యాడ్బరీ కంపెనీ ఎమ్.డి స్థాయి అధికారుల జీతాలు నెలకు రూ.64 లక్షల నుండి రూ.96 లక్షల మధ్యలో ఉన్నాయి. అలాగే ఇతర ఉన్నతాధికారులు జీతాలు కూడా లక్షల్లో ఉన్నాయి. కానీ ఈ కంపెనీల లాభాలకు, స్థిరాస్తులకు, ఉన్నతాధికారుల జీతాలకు ముడి పదార్థమే మూలం. ఆ ముడి పదార్థం లేకపోతే కంపెనీ లేదు. లాభాలు లేవు. ఆస్తులు కూడా ఉండవు. కానీ ఆ ముడి పదార్థం పండించే రైతులు, కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారు. వున్న కొద్దో గొప్పో ఆస్తులను కూడా అమ్ముకుంటున్నారు. చివరకు ఆత్మాభిమానంతో అప్పుల వారికి మొహం చూపించలేక అప్పులు తలుచుకుంటూ ఆప్తులను, భార్యాబిడ్డలను కూడా వదులుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు. కంపెనీలు లాభాలతో కోట్లకు పడగలెత్తుతుంటే, పొగాకు సాగు చేసిన కౌలు రైతులు చివరకు ఆత్మహత్య చేసుకుని పాడెక్కుతున్నారు. డబ్బు కంటే విలువైనది ప్రాణం. ఆ విలువైన ప్రాణాన్ని రైతాంగం బలవంతంగా తీసుకుంటున్నారంటే ప్రభుత్వం, ప్రజలు, సభ్యసమాజం ఆలోచించాలి. మీటింగ్‌కి వెళ్తున్నారా అని వెటకారంగా పలకరించటం, మంత్రిగారి దగ్గరికి వెళు _న్నారా, కొనుగోలు ఇంకా ఆలస్యం అవుతుందని హెచ్చరిం చడం, ధర్నా చేస్తున్నారా ధర ఇంకా పడిపోతుందని బ్లాక్ మెయిల్ చేయడం. ఇదీ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో చేసే ప్రచారం. వాస్తవంగా పొగాకు వేయమని ప్రజల్లో ప్రచారం చేసి, నమ్మించి మోసం చేసినందుకు ఈ కంపెనీ ప్రతినిధుల మీద ఐపిసి సెక్షన్ 426 కేసు పెట్టాలి. ఇప్పటికీ వ్యవసాయ శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి సమక్షంలో కంపెనీల ప్రతినిధులు పలు దఫాలు చర్చించారు. అయినా కొనుగోలు వేగవంతం కాలేదు. మంత్రులు చర్చల తర్వాత కూడా కంపెనీలు కొనుగోళ్లు చేయటం లేదు. అంటే ప్రభుత్వ పాత్రని అనుమానించాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో... పొగాకు సాగుదారులందరూ ఐక్యంగా పోరాడితేనే పంటకు గత సంవత్సరం ధర సాధించగలుగుతారు.

# వైపరీత్యాల పట్ల అవగాహన ఏదీ

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి.. 1) డస్ (ఙబం), ఆస్టర్ (ఖూర్‌వతీ) అనే గ్రీకు పదాలు. 2) డెస్ (ఙవం), ఆస్ట్రే (ఖూర్‌తీవ) అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్ (ఙఱం), ఆస్ట్రో (ఖూర్‌తీశీ) అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్ట నక్షత్రం' అని అర్థం. అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు , సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు- 19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం



వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్ట పోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యా వరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు(సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళ ప్రయోజక దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందు పరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కో గలమనే ధైర్యం కలిగించాలి.

# బెల్లంపల్లి ఆటో రథయాత్రను విజయవంతం చేయాలి

ఆటో యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్



**బెల్లంపల్లి,మే24 (సూర్యరేఖ)** ఏప్రిల్ 25వ తేదీన మెదక్ జిల్లా నుండి ప్రారంభమైన ఆటో రథయాత్ర 33 రోజుల పర్యటన ముగించుకొని హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద కు చేరుకుంటుందని ఆటో యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్ తెలిపారు.మే 27న భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్ల హామీలు నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఫ్రీగా ఆధార్ కార్డు ప్రయాణం ఇవ్వడం వలన మహిళలు ఆటోలలో ఎక్కకపోవడం ఆటో డ్రైవర్ల ఉపాధి కోల్పోయారన్నారు.దీంతో మనస్థాపానికి గురై ఫైనాన్స్ లు,ఇంటి అద్దెలు, కట్టలేక కుటుంబ పోసిన భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు.ఆటో డ్రైవర్లను దృష్టిలో పెట్టుకొని,ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులు మరొక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉద్దేశంతో 33 రోజుల రాష్ట్రవ్యాప్త ఉన్న జిల్లాలు,మండలాలలో పాదయాత్రల ద్వారా యాత్ర చేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇందిరా పార్క్ వద్ద ఆటో ఆకలి కేకలు మహాసభను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మే 27వ తేదీన ఆటో డ్రైవర్లు భారీ ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని ఆటో ఆకలి కేకలు మహాసభలు విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాటాలు ఆగవని,ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు,ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు,ఆటో డ్రైవర్లు ఏ కారణంగా చనిపోయిన ఆటో బీమా పథకం ద్వారా చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల అందజేయాలని డిమాండ్ చేశారు.రైల్వే స్టేషన్లు,ఆర్టీసీ బస్ స్టాప్లు,మెయిన్ సెంటర్లలో ప్రత్యేక ఆటో పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ ఛానల్ల ద్వారా పోలీసులు విధిస్తున్న రాంగ్ పార్కింగ్లో చాలల్లు వెంటనే నిలిపివేయాలని, మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే ఆటో పార్కింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు,జిల్లా నాయకులు,పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం





కమిటీ చైర్మన్ చంటిబాబు

**మెహిదీపట్నం,మే24(సూర్యరేఖ)** తెలంగాణ చరిత్రలోనే ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మక గోల్కొండ కోటలో కొలువైన జగదాంబ ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢమాసంలో నెలరోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దా మని కమిటీ చైర్మన్ చంటిబాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ప్రభుత్వం ద్వారా నియమితులైన ఉత్సవ కమిటీ ఏడుగురి సభ్యులతో ఆలయ ఈవో వసంత ప్రమాణ స్వీకారంచేయించారు.లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు కె.చంటిబాబు, సింగ్ జోగి యాదగిరి,నాగులపల్లి శ్రీకాంత్,దాసరి అనిత,సంతోష్ కుమార్ గౌడ్,ఆకుల ప్రదీప్ కుమార్, లు సభ్యులుగా ఆలయ పూజారి సర్వేశ్ చారి ఎక్స్ అఫీషియల్ మెంబర్గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంత రం సభ్యులందరూ కలిసి కె.చంటి బాబును చైర్మన్గా ఎన్నుకున్నారు.

**-గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ గా చంటిబాబు..**

చారిత్రాత్మక గోల్కొండ కోటలో కొలువైన జగదాంబ ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢమాసంలో నెలరోజులపాటు జరిగే బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ గా కొంటెపూడి చంటి బాబు నియమితుల య్యారు.ఈ సందర్భంగా చంటిబాబు మాట్లడు తూ...ప్రభుత్వం,ప్రజల,భక్తుల,కమిటి సభ్యుల సహాయ సహకారాలతో జూన్ 26వ తేదీ నుంచి నెల రోజులపాటు జరగనున్న ఆషాఢమాస బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించుటకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్య క్రమంలో సంఘ సేవకులు,ఆలయ సలహాదారు సిరుగుమల్లె రాజువస్తాద్,కార్వాన్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రీ,కార్వా న్ నియోజకవర్గం సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ,ఆకుల చంద్రశేఖర్ పీ.శ్రీనివాస్, బి. దుర్గాప్రసాద్ శ్రీరాములు పరమానందం,వేణు గౌడ్,జగున్ గౌడ్,వినోద్ సింగ్,హేమలత,మమిడి మాధవి,శివ శంకర్ కుమార్,పెరిక రాజు,వినోద్ చోగ్లే,ధర్షన్ పంతులు జి.సంతోష్ గౌడ్,కుల వృత్తిదారుల సంఘం సలహాదారు సాయిబాబా చారి అధ్యక్షులు శివశంకర్,ఉపాధ్యక్షులు శ్రీకాం త్ చారి మహంకాళి ఆలయ పూజారి సురేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మే24 (సూర్యరేఖ)** రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.నాచారం రాఘవేంద్రనగర్ అల్ అక్సా మసీదు రోడ్డు, చర్చ్ రోడ్డులో కొత్తగా రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా బస్తివాసులు భూగర్భ డ్రైనేజీ,రోడ్డు,మంచినీటి సమస్యలను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే,కార్పొరేటర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.బాలకృష్ణ, ఏ.ఈ.లు కీర్తి వినీత్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,మల్లేష్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్ ప్రీతిరెడ్డి యాదగిరి రాజబాబు,రామ్ చందర్ గణేష్,సుగుణాకర్ రావు,అజ్మీరి శ్రీనివాస్, సంపత్ యాదవ్ జయరాజ్,ఓబీడ్ ఫయిజ్, చంద్రశేఖర్,హరిప్రసాద్,కుమార్,యాకి అలక్స మసీదు పెద్దలు,బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తాండూర్ మండలం కాసిపేట అండర్ బ్రిడ్జిలో వరద నీరు..

ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



**బెల్లంపల్లి,మే24 (సూర్యరేఖ)** తాండూరు మండలంలోని కాసిపేట రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి చిన్నపాటి చెరువును తలపిస్తుంది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రైల్వే అండర్ పాస్లో వరద నీరు భారీగా చేరింది. వరద నీటికి తోడు మురికి నీరు వెళ్లే పైపులైన్ పుడుకుపోవడంతో వాటర్ తో అండర్ పాస్ బ్రిడ్జి జలమయం అయింది.దీంతో పలు గ్రామాల వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే, మండల అధికారులు స్పందించి మురికి నీరు,మట్టి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

### నిజాంపేట విద్యుత్ సబ్ స్టేషన్లకు కొత్త ఫోన్ నెంబర్లు కేటాయింపు..




**నిజాంపేట,మే24(సూర్యరేఖ)** మండల విద్యుత్ వినియోదారులకు విద్యుత్ శాఖ వారు సబ్ స్టేషన్,లకు కొత్తగా ఫోన్ నెంబర్లను కేటాయించిందని మండల విద్యుత్ ఏఈ గణేష్ ప్రకటనలో తెలిపారు.రామాయంపేట ఏడిఈ 8712473364,నిజాంపేటఏఈ 8712473362,నిజాంపేట సబ్ స్టేషన్ 87124473437,నస్కల్ సబ్ స్టేషన్ 8712473441,బచ్చురాజుపల్లి సబ్ స్టేషన్ 8712473449,కల్వకుంట సబ్ స్టేషన్ 8712473440,నార్ల పూర్ సబ్ స్టేషన్ 8712473448,ధర్మారం సబ్ స్టేషన్ 8712473439, గల ఈ నెంబర్లను వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్న ఈ నెంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

### తాహసిల్దార్ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు..




**నిజాంపేట,మే24(సూర్యరేఖ)**మండల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఏ.శ్రీనివాస్,ను శనివారం మాజీ మండల కోఆప్షన్ గౌస్,బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలో రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు.రైతుల భూసమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజాగౌడ్,లింగాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మరంగా వాహనాల తనిఖీ..




**నిజాంపేట,మే24(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం ఏఎస్ఐ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,పిట్ నెస్,కలిగి ఉండాలని,అలాగే హెల్మెట్,సీట్ బెల్ట్,ధరించి వాహనాలు నడపాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి అనూహ్య స్పందన

**600 గ్రామాల్లో 3700 రైతులతో అవగాహన కార్యక్రమం..**
**రైతుల్లో అసంతృప్తి లేదు..కానీ చేయాల్సింది చాలా ఉంది..**
**వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,,మే24(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయశాఖ సహకారంతో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' రాష్ట్రవ్యాప్తంగా నిరాటంకంగా, విజయవంతంగా సాగుతోంది. మే5వ తేదీన వికారాబాద్ జిల్లా ధరూర్ లో ఈ కార్యక్రమాన్ని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, వర్సిటీ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య లాంచనంగా ప్రారంభించారు. మే5వ నుండి ఈ కార్యక్రమం నేటి వరకు 600 గ్రామాల్లో నిర్వహించగా సుమారు 31 వేల మంది పురుషులు,6 వేల మంది మహిళలు పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 37,000 మంది రైతులతో శాస్త్రవేత్తలు వ్యవసాయ విద్యార్థులు ముఖాముఖిగా మాట్లాడారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,ఎమ్మెల్సీలు,సుమారు 25 మంది శాసనసభ్యులు,వివిధ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అదేవిధంగా శాస్త్రవేత్తలు వ్యవసాయ విద్యార్థులతో పాటు వారంలో ఒకరోజు ఉపకులపతి,ఇతర విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు విద్యార్థులు, వ్యవసాయ,అనుబంధ రంగాల అధికారులు, అభ్యుదయ రైతులు,రైతు గ్రూపులు సంఘాల ప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆరు అంశాలైన తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకే రసాయనాలను వాడి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం వివిధ ఇన్ పుట్స్ కొనుగోలుకు సంబంధించిన రశీదులని భద్రపరచుకోవడం సాగునీటిని ఆదా చేయడం,పంట మార్పిడులను పాటించి సుస్థిరాదాయాన్ని పొందడం, చెట్లను నాటి పర్యావరణాన్ని రక్షించడం వంటి వాటిపై శాస్త్రవేత్తలు వ్యవసాయ విద్యార్థులు రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నారు.అలాగే రైతులు అడుగుతున్న అనేక సందేహాలను శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో నివృత్తి చేస్తున్నారు.

**-ఉపకులపతి సమీక్ష..**

మూడు వారాలుగా సాగుతున్న 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంపై ఉపకులపతి అల్దాస్ జానయ్య ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ... కార్యక్రమానికి రైతాంగం నుంచి మంచి స్పందన వస్తుందని వివరించారు.ప్రభుత్వం రైతాంగానికి అమలు చేస్తున్న కార్యక్రమాలు,ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై రైతాంగంలో ఎటువంటి అసంతృప్తి లేదని జానయ్య స్పష్టం చేశారు. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు అకాల వర్షాల కారణంగా రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని తెలిపారు. అలాగే ఇంకా కొన్ని వ్యవసాయ అంశాలకి ప్రభుత్వపరంగా ప్రోత్సాహం ఇవ్వవలసిందిగా రైతులు కోరుతున్నారని




జానయ్య అన్నారు. ముఖ్యంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే నష్టాల్ని అధిగమించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంటల బీమా సదుపాయం ప్రవేశపెట్టాలని రైతులు కోరుకుంటున్నారని,అలాగే చిన్న సన్నకారు రైతులకి ఆధునిక వ్యవసాయ పనిముట్లని పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై అందించాలని విస్తృతంగా భూసార పరీక్షలు నిర్వహించాలని రైతాంగం కోరుకుంటున్నారని అల్దాస్ జానయ్య వివరించారు.ఇదే స్ఫూర్తితో రైతు సోదరులు మహిళలు అభ్యుదయ రైతులు రైతు గ్రూపులు సంఘాల ప్రతినిధులు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీన్ని ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉపకులపతి కోరారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ యాదవ్



**ఉప్పల్,మే24 (సూర్యరేఖ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి,ఎమ్మెల్యేలు,సహచర నాయకులతో కలిసి రామంతపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల గడ్డ శ్రీనివాస్ యాదవ్,మహేష్ కుమార్ గౌడ్,ను ఘనంగా సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో బీసీలకు సరైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.పార్టీలో పని చేసే బీసీ సీనియర్ నాయకులకు అందరికీ సముచిత స్థానం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకయ్య,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రకృతి ఆరోగ్య మహాసభ..

**పోస్టర్ ఆవిష్కరించిన ఆరోగ్య అభిమానులు..**



**హైదరాబాద్,మే24(సూర్యరేఖ)** సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 25న ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ప్రకృతి ఆరోగ్య మహాసభ,లను జయప్రదం చేయాలని పలువురు ఆరోగ్య అభిమానులు విజ్ఞప్తి చేశారు.శనివారం తార్నాకలో వారు మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ ప్రకృతి ఆరోగ్య మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి గాయకుడు జయరాజు,జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దుచ్చెర్ల సత్యనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖాసిం,లు తదితరులు హాజరుకానున్నారని వెల్లడించారు.ఈ పోస్టర్ ను ఆవిష్కరించిన వారిలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సయ్య,నిర్వాహకులు చింతరెడ్డి వీరారెడ్డి చాలా లింగయ్య,కందుల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు,కాకునూరి సుధాకర్ పునిరెడ్డి జైపాల్ రెడ్డి,రాకేష్,నగేష్,తదితరులు ఉన్నారు.

# బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా.. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే24 (సూర్యరేఖ)** నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం వేంకటేశ్వరనగర్ మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని సాయిబాబా దేవాలయంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు జంపాల్ రెడ్డి,నాదం చారి,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నార ు.

## చిల్కానగర్ బీరప్పగడ్డలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ సుడిగాలి పర్యటన..





**ఉప్పల్,మే24 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బీరప్పగడ్డ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎదురుగా ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైన్,సిసి రోడ్ల కొరకు బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ని వేయాల్సిందిగా కోరడం జరిగింది.వెంటనే స్పందించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బీరప్పగడ్డలో సుడిగాలి పర్యటనలో భాగంగా అధికారులకు నూతన స్ట్రాంగ్ వాటర్ డ్రైన్,నూతన సిసి రోడ్ల ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. అనంతరం బస్తీ వాసులకు సుమారు రెండు నెలల వ్యవధిలో స్ట్రామ్ వాటర్ డ్రైన్,కొత్త సిసి రోడ్ల పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఈ.వెన్నెల్ గౌడ్,ఏ.ఈ. రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కోకుండా జగన్,బీరప్పగడ్డ అసోసియేషన్ సభ్యులు, సత్యనారాయణ ఇంద్రసేనారెడ్డి,బాలు,మార్గ శీను గణేష్ బస్తీ మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండీ.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కు తెలియజేశారు.వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ఓసి ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయించి శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాటాడుతూ..సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. సమస్యను నెమలి అనిల్ కుమార్ తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి బాధితునికి అందజేయడం జరిగిందని తెలిపారు.పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్,శ్రీకాంత్ రెడ్డి,పర్వతాలు పాల్గొన్నారు.



# అహోబిలం మఠం దర్శించుకున్న ప్రముఖ చిత్రదర్శకులు త్రినాథ్ రావు నక్కిన,యువరాజకీయ నేత గడ్డం రవికుమార్,లు





**ఉప్పల్,మే24 (సూర్యరేఖ)** 'సినిమా చూపిస్తా మామా', 'నేను లోకల్', 'ధమాకా' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన,యువరాజకీయ నేత, వ్యాపారవేత్త గడ్డం రవికుమార్ అహోబిలం మఠాన్ని దర్శించి శ్రీజ్వాలా నరసింహ స్వామి వారిని దర్శించుకొని స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు.ఈ సందర్భంగా త్రినాథ్ రావు మాట్లాడుతూ. నరసింహ స్వామిని దర్శించుకోవడం మనసుకు ప్రశాంతతను కలిగించింది.ఇక్కడి స్థలపురాణం తెలుసుకోవడం చాలా ఆనందంగా అనిపించింది" అన్నారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ...ఎగువ అహోబిలం, దిగువ అహోబిలం రెండింటిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులవడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.దిగువ అహోబిలంలో ప్రధాన అర్చకులు సంప్రదాయ మంత్రోచ్చారణల తో ఇచ్చిన ఆశీర్వచనం మాకెంతో ఆనందం కలిగించిందన్నారు.వీరితో పాటు వై.వి.రెడ్డి, బిజినెస్ మాన్ కథలు రాజేష్,రచయిత విక్రాంత్, శ్రీనివాస్ కూడా స్వామిని దర్శించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయులు,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి






**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మే 24 (సూర్యరేఖ)** ఉప్పల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వృత్తిపరమైన శిక్షణను అందుకొని,మన ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల భవిష్యత్తుకు తన వంతుగా ఎలాంటి సహాయమైనా చేస్తానని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆరోగ్య విషయాల పట్ల సహాయం అందిస్తానని వెల్లడించారు. ఎవరైనా పేద విద్యార్థులు ఎంబిబిఎస్ చదువుకోవాలని తన వద్దకు వస్తే వారికి ఆర్థిక సహాయం అందిస్తానని,ప్రభుత్వ పాఠశాలలు మన మండలంలో ఏ పాఠశాలకి ఏ అవసరం వచ్చినా మౌలిక వసతులు తీర్చడానికి తనవంతు సహకరిస్తానని వెల్లడించారు.వివిధ పాఠశాలల అభివృద్ధికి విద్యాశాఖ అధికారులతో తరచుగా సంప్రదించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే మండలంలోని కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను అధిగమించడానికి విద్యా వాలంటీర్లను కూడా అందించడం జరుగుతుందని వివరించారు. ఉపాధ్యాయులు వేసవి సెలవులలో కూడా సొంత అవసరాలను మానుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించడం కోసం ఇలా వేసవిలో కూడా శిక్షణను తీసుకుంటున్నందుకు ఉపాధ్యాయులందరిని అభినందించారు. మీరు రేపు నేర్చుకున్న అంశాలన్నింటినీ మన పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు పునాదులు వేస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ పాఠశాలలకు ఎమ్మెల్యే తన సహాయం సహకారాల అందించడానికి ముందుకు వచ్చినందుకు వారికి మండల విద్యాశాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# శ్రీశివశంకర క్రాంతి సేవాసమితి ఆధ్వర్యంలో మేఘ ఉచిత వైద్య,ఆరోగ్య శిబిరం







**మెహిదీపట్నం,మే24(సూర్యరేఖ)** అందరున్ కార్వాన్ పరిధిలోని క్రాంతిభవన్ యందు శ్రీశివ శంకర క్రాంతి సేవా సమితి పర్యవేక్షణలో కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య వైద్యశిభిరం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్తోపెడిక్,కార్డియాలజి,జనరల్ మెడిసిన్,సర్జికల్ గాస్ట్రో ఎంట్రాలజీ పుల్మోనాలజీ సంబందిత డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొని రోగులను పరీక్షించి వైద్య సేవలను అందించారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్యశిభిరంలో 236 మంది పాల్గొన్నారు.వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య పరిరక్షణ సూత్రాలను వివరించి,ఉచిత మందులు అందజేశారు. నిష్ణాతులైన డాక్టర్లు ప్రతి ఒక్కరిని ప్రత్యేక శ్రద్ధతో సంబం దిత పరీక్షలు నిర్వహించడం జరిగిందని నిర్వహకులు పేర్కొన్నారు. డాక్టర్లను,వైద్య సిబ్బంది ని నిర్వహకులు మర్యాద పూర్వకంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు..




**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము శ్రీవిఙ్ఞారాజం భజే,ముద్దుగారే యశోద,మూషిక వాహన,కృష్ణ శబ్దం బాల గోపాల తరంగం,సీత కళ్యాణం లలిత హారతి మొదలైన అంశాలను సంయుక్త యశ్విక మోక్షిత యువిక దక్ష,ఈక్షిత సమీక్షా హ్యాండావి సున్నిత సుకీర్తి,మనస్వి,ప్రణీత, మోక్షిత చతురశ్రీ యశస్వినీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## కేశే కొండు అంజిబాబు పుట్టినరోజు సందర్బంగా భోజనం పంపిణి..









**బెల్లంపల్లి,మే24(సూర్యరేఖ)** తాండూర్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కిశే కొండు అంజిబాబు జన్మదినం సందర్బంగా శనివారం బెల్లంపల్లి పట్టణంలో భార్య శ్రావణి,అక్క కృష్ణవేణితో కలసి కాల్ టెక్స్, రైల్వే స్టేషన్,బజార్ ఏరియాలోని నిరుపేదలకు భోజన ఫ్యాకెట్లు పంపిణి చేశారు.ఈసందర్బంగా కృష్ణవేణి మాట్లాడుతూ..అంజిబాబు చనిపోయి 4సంవత్సరాలు అవుతున్న ఇంకా మా హృదయంలో చిరస్థాయిగా జీవించే ఉన్నాడు,తమ్ముడు అంజిబాబు ఆత్మశాంతి కోసం ప్రతి సంవత్సరం మే24న అన్నదానం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరం అభినందనీయం..

**అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య**




**కామారెడ్డి,మే24(సూర్యరేఖ)** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మే 26 సోమవారం కామారెడ్డి రక్తదాతల సమూహం,లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ కామారెడ్డి లో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను అడిషనల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ చైతన్య మాట్లాడుతూ...రక్తదానానికి యువత ముందుకు రావాలని,రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు.తెలంగాణ వ్యాప్తంగా 10 వేల మంది తలసేమియా చిన్నారులు ఉండడం చాలా బాధాకరం అని,వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాన్ని,స్టీల్ వాటర్ బాటిల్ ను ఆదిత్య హాస్పిటల్ వారి సహకారంతో అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు 9492874006 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు చిలువేరు మారుతి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**



**కామారెడ్డి,మే24(సూర్యరేఖ)** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ...మే 25న ఆదివారం ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని,జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను,9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని,ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్, వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్,ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని,పరీక్ష కేంద్రాల రూట్లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల ఎంపిక కోసం నిర్వహించనున్న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణకు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో 401 మంది ఈ పరీక్ష రాయనున్నారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... అనధికార వ్యక్తులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని అభ్యర్థులను నిశిత పరిశీలన చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించాలని,ఎలెక్ట్రానిక్ పరికరాలు గాడ్జెట్లను అనుమతించకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో టాయిలెట్స్ లను శుభపరచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్,ఆర్డీఓ వీణ,చీఫ్ సూపరింటెండెంట్ విశ్వ ప్రసాద్,పరిశీలకులు శంకర్,కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్ కలెక్టరేట్ పర్యవేక్షకురాలు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం





## ఉప్పల్ నియోజకవర్గంలో తిరంగా యాత్ర

**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం సాధించిన విజయాన్ని పురస్కరించుకుంటూ ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లో చేపట్టిన తిరంగా నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్యఅతిధులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వివిఎస్ ప్రభాకర్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి,తాడూరి శ్రీనివాస్,శిల్పా రెడ్డి,లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ గోరిగే కృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ చంద్రమౌళి హన్మంత్ బిరాధర్, వై.సత్యనారాయణ,మల్కా ప్రకాష్,కొమ్మగల్ల నవీన్ కుమార్ మోహన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గంధ మల్ల గోపి,కాటేపల్లి రవీందర్ రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి మంజుల వాణి క్రాంతి కుమార్,నవీన్ కుమార్ చింటూ ప్రతాప్ రెడ్డి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# 20 క్వింటల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత..





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే24(సూర్యరేఖ)** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా శనివారం టాస్క్ ఫోర్స్ అధికారులు రూ.60 లక్షల విలువచేసే 20 కింటల్లా ప్రభుత్వాన్నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను వాహనంతో సహా పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ డివీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం...కాగజ్ నగర్ కు చెందిన కొత్తపల్లి సదాశివ అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను అమ్ముతున్నాడన్న సమాచారం తో టాస్క్ ఫోర్స్ అధికారులను రంగంలోకి దింపగా ఏపీ39టివై 9741ఐచర్ వ్యాన్ లో అక్రమ పత్తి విత్తనాలతో సదాశివ్ పట్టుబడ్డాడు. ఇతనిని విచారించగా కరీంనగర్ మరిగడ్డకు చెందిన వేణుగోపాల్ రెడ్డి అక్రమ పత్తి విత్తనాల ను వాహనంలో ఇక్కడికి పంపించినట్లు తెలిపారు. నిందితులైన ఏ1 కొత్తపెల్లి సదాశివ, ఏ2 పుష్పాల లక్ష్మణ్ వాహన డ్రైవర్,ఏ 3 సంతోష్ కిషోర్ మహారాష్ట్ర,లను అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వాహనాన్ని లకిడి పతి విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ సీఐ రానా ప్రతాప్ ఎస్సై వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ది పెంతెకోస్తు మిషన్ - స్పెషల్ బైబిలు స్టడీస్, వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ..




**ఉప్పల్,మే 24 (సూర్యరేఖ)** ది పెంతెకోస్తు మిషన్ చర్చి సెంటర్ పాస్టర్ లూకాస్, బ్రదర్ శ్యాం పాల్ ఆద్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో ఈ నెల మే 26 సోమవారం నుండి 29 గురువారం వరకు సాయంత్రం 6 గంటల నుండి జరుగబోయే ప్రత్యేక బైబిలు స్టడీస్ కు ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలు అందరికీ ఆహ్వానం పలుకుతూ చిలుకానగర్ క్రైస్తవ సహవాస సమాజం, ఫెలోషిప్ చైర్మన్ రెవ పీటర్ పాల్ ముఖ్య అతిథిగా హాజరై వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు."మంచి సమర్థుడైన యేసు క్రీస్తు,కొత్త నిబంధన సంఘం" అనే అంశంపై బైబిలు బోధనలు జరుగును. అన్ని డినామినేషన్ల ఇండిపెండెంట్ చర్చిల పాస్టర్లు, విశ్వాసు లు,కుల మత ప్రాంతీయ భేదము లేదు. ప్రజలందరూ వచ్చి బైబిలు బోధనలు వినవచ్చునని, అందరికీ బోజన వసతి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా చిగురు వెంకన్న..



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే24(సూర్యరేఖ)** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు వెంకన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ ఆధ్వర్యములో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బాధ నరేష్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడే వ్యక్తి చిగురు వెంకన్నకు ఈ పదవి లభించడం అందరికీ హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమము లో చికోడ్ గ్రామశాఖ బూత్ అధ్యక్షులు,రాజు యాదవ్,బీజేపీ సీనియర్ నేత బాలేశ్వర్ రెడ్డి,కొండాపూర్ గ్రామ యూత్ అధ్యక్షులు గంధం అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు..

**జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి..**

**ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు**



**మెహిదీపట్నం,మే 24 (సూర్యరేఖ)** తెలంగాణా బోనాల జాతరకు ముహూర్తం ఫిక్స్ ఆయింధని,చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు,సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు. మరో నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయని గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు తేలిపారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లడుతూ తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు పండుగ ఒకటని,రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను వివరిస్తూ ..చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయన్నారు. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న,లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనుయన్నారు. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా,ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. జూన్ 26వ తేదీ గురువారం మొదటి బోనం,జూన్ 29వ తేదీ ఆదివారం రెండవ బోనం,జూలై 3వ తేదీ గురువారం మూడవ బోనం,జూలై 6వ తేదీ ఆదివారం నాల్గవ బోనం,జూలై 10వ తేదీ గురువారం ఐదవ బోనం,జూలై 13వ తేదీ ఆదివారం ఆరవ బోనం,జూలై 17వ తేదీ గురువారం ఏడవ బోనం జూలై 20వ తేదీ ఆదివారం 8వ బోనం,జూలై 24వ తేదీ గురువారం 9వ బోనం,బోనం పూజతో ఈ సంవత్సరం అమ్మవారి బోనాలు పరిపూర్ణము అవుతాయని ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు తెలిపారు.

# టైగర్ జోన్ లో విలువైన కలప తరలిపోతుంది





**అధికారుల ముందు జాగ్రత్త చార్యులు ఏవి.?**
**చేతులు కాలాక తప్పులు తెలుసుకుంటున్న అటవీశాఖ అధికారులు..**
**ఇదంతా స్థానిక అధికారులకు తెలియకుండానే జరుగుతుందా.?**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే24(సూర్యరేఖ)** జన్నారం కవ్వాల్ టైగర్ జోన్ మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ టైగర్ జోన్ లో జన్నారం అటవిశాఖ పరిధి చింతగూడ,పైడిపల్లి బీట్లలో నుండి అక్రమ కలప భారీగా తరలిపోతున్నట్టు తెలుస్తుంది. దాదాపు నెల రోజుల క్రితం ఆ పరిధిలో నుండి అక్రమార్కులు విలువైన కలప చెట్లను మిషన్ల ద్వారా నేలకొరిగించి కలపను గోదావరి మార్గం వయా ఆరేపల్లి తదితార గ్రామాల మీదుగా కరీంనగర్, జగిత్యాల,జిల్లాలకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. అక్కడి బీట్ నుండే దశల వారీగా ముగ్గురు బీట్ ఆఫీసర్ల ను సస్పెండ్ చేసిన అధికారులు అక్రమార్కులను పట్టుకోవడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఆక్రమార్కులు చెట్లను నరికి తీసుకువెల్లిన తర్వాత చెట్టు చెట్లను నరికిన దృశ్యాలు కొంతమంది దృష్టికి రావడంతో చరవాణిలో చిత్రీకరించి అవి వైరల్ గా మారిన తర్వాత అడవిశాఖ అధికారులు స్పందించి అక్కడికి వెళ్లి ఆక్రమానికి గురైన చెట్టుమొన్డాలపై నంబర్లు వేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేతులు కాలాక తమ తప్పులను తెలుసుకుంటున్న అధికారులు సంపదను ముందే అక్రమార్కులు తరలించకుండా నిఘా పెట్టడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైడిపల్లి చింతగూడ బీట్ల నుండి ఇతర జిల్లాలకు కలప తరలించడానికి అనుకూలంగా ఉండటంతో భారీ విలువైన టేకు చెట్లను రాత్రి 9 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు తమ సమయాన్ని చూసి ఆక్రమార్కులు విలువైన చెట్లను మిషన్ల ద్వారా నిమిషాలలో నరికి భుజాలపై తలపై బైకులపై గోదావరి దాటించి కార్లు బులెరో టాటా మ్యాజిక్ లాంటి వాహనాలలో వయా రేకులపల్లి తదితర గ్రామాల మీదుగా కరీంనగర్ జగిత్యాల్, నిజామాబాద్ ఇతర జిల్లాలకు ఈ అక్రమార్కులు అక్రమ కలప రవాణా చేస్తున్నట్లు తెలుస్తుంది.ఆ సమయంలో బీట్ఆఫీసర్లు సైతం అక్కడికి సింగల్ గా వెళ్లి ఆక్రమ రవాణాను ఆపలేరు.వారితోపాటు ఆ ప్రాంతాలలో నిరంతరం నిఘా ఏర్పాటు చేయడానికి నలుగురు బెస్ట్ క్యాంప్ సిబ్బంది.నైనా బీట్ ఆఫీసర్ తో పంపాలని కొంతమంది బీట్ ఆఫీసర్లు వేడుకుంటున్నారు. అక్రమ కలప తరలిపోయిన విషయంలో ఆలస్యంగా తెలుసుకున్న ఉన్నతాధికారులు బీట్ ఆఫీసర్లను విధుల నుండి తొలగిస్తున్నారు.తప్ప అక్రమ కలప రవాణాను అడ్డుకట్ట వేయడంలో అక్రమార్కులను పట్టుకోవడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి సైతం ఈ రెండు బీట్లలో నుండి అక్రమ కలప భారీగా అక్రమార్కుల పాలైనట్లు తెలుస్తుంది.బీట్ ఆఫీసర్లు శిక్షకు అర్హులైతే సెక్షన్ ఆఫీసర్ల,అటవీ క్షేత్ర అధికారుల పాత్ర ఎంత.? వారిపై చార్యలేవి.? ఉన్నతాధికారులు స్పందించి ఈ రెండు బీట్లను పర్యవేక్షించి అక్రమ కలప రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ




**రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ బలోపేతానికి శక్తివంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి విల్లేజ్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందుకు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే జలమండలి అధికారులు, పార్టీ నాయకులు,స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించారు. అదే విధంగా కాలనీలో కలుషితమైన నీరు రావడం జరుగుతుందని నీరును పరీక్షించి పంపించి వ్యర్థ పదార్థాలు కలవకుండా చూడాలని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపడుతున్నామని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో ఎలాంటి మురుగు సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధం గా పనులు చేపడుతున్నామని అన్నారు. ము ఖ్యంగా డివిజన్ పరిధిలో మౌలిక వసతుల్లో భాగం గా మంచినీటి డ్రైనేజీ పైపులైన్ల ప్రక్షాళన రహదారుల అభివృద్ధి,పార్కుల సుందరీకరణ. కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి,ప్రభుత్వ పాఠశాలలో వసుతుల పనులు ముమ్మరం చేశామని అన్నారు.డివిజన్‌లో మౌలిక వసుతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డివిజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన దశలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగ్గిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మన్మోహన్ రెడ్డి ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,రావుల భాస్కర్ రాజేష్,బాల్ రెడ్డి రవీందర్ అనిల్ రవి,శంకర్ రెడ్డి,జలమండలి డీజీఎం రేణుక సూపర్ వైజర్ లోక్ నాథ్ రవినాయక్, జీహెచ్ఎంసీ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మడేలేశ్వర స్వామి వార్షికోత్సవం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే24(సూర్యరేఖ)** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యములో మడేలేశ్వర స్వామి వార్షికోత్సవాన్ని అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.మడేలేశ్వర స్వామికి బోనాలు తీసి,హెూమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో రజక సంఘం అధ్యక్షులు నక్కదాసరి రవి, పరిశరాములు శ్రీకాంత్ యాదగిరి రాములు దేవరాజు సింగపూర్ దేవయ్య,వెంకటేష్,కాసారపు శ్రీకాంత్,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి,శ్రీనివాస్ రావు బాధా నరేష్,చిగురు వెంకన్న,నక్కల రాజు,సుంకరి రాజేష్ గణేష్ సుమంత్,శివ,శశి,బలేశ్వర్ రెడ్డి,ఉరడి రాజు నవీన్ ప్రశాంత్ మధు రమేష్ రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేద యువతకే రాజీవ్ యువ వికాస్ రుణాలు అందించాలి..

**శీలం స్వామి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే24(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుపేద యువకులను మాత్రమే ఈ పథకానికి ఎంపిక చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు లేకుండా అధికారులే అర్హులైన వారిని ఎంపిక చేయాలని,గ్రామ స్థాయిలో కొందరు పథకం ఇప్పిస్తామని చేతి వాటం చూపించే అవకాశం ఉందని,అలాంటివి జరిగితే సహించేది లేదని తెలిపారు.అలానే ఎంపిక ప్రక్రియలో బ్యాంకర్ల జోక్యం ఉండవద్దని,అధికారులే నిజమైన లబ్ధిదారులుగా ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పథకంలో ఎవరికైనా అన్యాయము జరిగితే దరఖాస్తుదారుల పక్షాన నిలబడుతామని అన్నారు.ఈ కార్యక్రమములో ఆదిత్య,సంతోష్,రమేష్,శ్రీనివాస్,రాజు, భాను,శేఖర్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి..



**నిజాంపేట,మే24(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి సత్యం (37) గత 10 రోజుల క్రితం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో ఆర్విఎం హాస్పిటల్ లో హార్ట్ కు సంబంధించిన సర్జరీ చేసి స్టంట్ వేయడం జరిగింది.మళ్లీ రెండు రోజుల తర్వాత చెకింగ్ కొరకు వెళ్లవలసి ఉండేది.శనివారం అకస్మాత్తుగా హార్ట్ తో నొప్పి రావడంతో హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగింది.సత్యం నిత్యం డ్రైవింగ్ చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నాడు.భార్య అపర్ణ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతూ పిల్లలను చదివించుకుంటున్నారు.మృతుడు సత్యంకు భార్య అపర్ణ,ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు కీర్తన,చిన్న కూతురు శ్రీనిక,ఉన్నారు.కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్యాపిల్లలు అనాధాలు అయ్యే అవకాశం ఉంది,ఈ కుటుంబాన్ని ప్రభుత్వం దాతలు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** శనీశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో శంకర్ రాజు ముఖియా దేవాలయ చైర్మన్ ఆధ్వర్యంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శనికి తైలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయన్నారు.శనీశ్వరుడి అనుగ్రహం వల్ల మనిషికి కీర్తి,ఐశ్వర్యం లభిస్తాయి అని తెలిపారు.

## ఆర్టీఐ కమిషనర్ దేశపాల భూపాల్ ను సన్మానించిన జైభీమ్ జైరామ్ జయంతి ఉత్సవాల కమిటీ..





**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** ఆర్టీఐ కమిషనర్గా దేశపాల భూపాల్ నియమితులు కావడం సంతోషంగా ఉందని జైభీమ్,జైరామ్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు అన్నారు.జైభీమ్,జైరామ్ జయంతి ఉత్సవాల కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ పట్టణములోని మాణిక్యమ్మకాలనీకి చెందిన దేశపాల భూపాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్ గా నియమించిన సందర్భంగా వారి గృహంలో ఘనంగా సన్మానిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం న్యాయవృతిలో ఉంటూ అన్ని వర్గాల పేద ప్రజలకు చాలా రకాలుగా సేవ చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయన చేసిన సేవలను గుర్తించి రాజ్యాంగ బద్ధమైన ఆర్టీఐ కమిషనర్ గా ఆయనను ఎంపిక చేయడం జరిగిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,మంగళారం శ్రీనివాస్,జాతీయ ఎమ్మార్పీఎస్ నాయకులు వనం నరసింహ మాదిగ,జయంతుల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,ఎన్.వెంకటేష్ క్యాసారం శంకర్ రావు మాదిగ,మాజీ అధ్యక్షులు సోమరం రాజ్ కుమార్ టి.ఆర్. శ్రీరాములు గోల్కొండ రాజ్ కుమార్,పలుగు చెరువు మహేష్ పంబాల రాజు నవజ్యోతి సంఘం మాజీ అధ్యక్షులు అప్పరెడ్డి గూడెం భీమయ్య పత్యార నరసింహ పోయిల మోహన్ రావు,గడ్డం సామేల్ అనుముల జాన్ పాల్ ప్రశాంత్ మాదిగ,బర్ల సుమన్ గోల్కొండ యాదయ్య ఎ.బాబురావు వీర్లపల్లి నవీన్ కుమార్ గౌడుగు సంజీవ సంతోష్ మల్కారం ప్రసాద్ పెరుమల శివ తదితరులు ఉన్నారు.

# ఏకశత పంచోత్తర మహోత్సవాల్లో మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు








**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** వందేళ్ళ నుంచి నిరాటంకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అత్తాపూర్ డివిజన్లోని హైదర్ గూడ ప్రణవభక్త సమాజం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని పద్మశ్రీ అవార్డు గ్రహీత,సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ అభినందించారు. శనివారం జరిగిన శ్రీ ప్రణవ భక్త సమాజం ఏకశత పంచోత్తర మహోత్సవాలలో పాల్గొన్న ఆయన ఆధ్యాత్మిక ప్రవచనంతో భక్తజనులను అలరించారు.ప్రణవం అంటే ఓంకారమని ఓంకారంలోనే సృష్టి అంతా ఇమిడి ఉందని అన్నారు.అంత గొప్ప పదంతో ఆధ్యాత్మిక బంధం ఏర్పరచుకున్న ప్రణవభక్త సమాజం నిజంగా గొప్ప సంస్కృతికి శ్రీకారం చుట్టిందని ప్రశంసించారు. వందేళ్ల కిందటే ప్రణవంతో మహా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నాటి పెద్దలు ఎంతో అభినందనీయులని,వారి ఆలోచన విధానం అనిర్వచనీయమైనదని అభినందించారు. ఆధ్యాత్మిక కార్యములతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలను చేపడుతున్న ప్రణవభక్త సమాజం ఎప్పటికీ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రణవభక్త సమాజం మాడుగుల నాగఫణి శర్మను ఘనంగా సత్కరించింది. ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నరసింహ,ఇతర బాధ్యులు పుస్తకాల అశోక్,బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్ ఎన్. బి.హరినాథ్,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వర రావు,మొంద్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నా రు.శతాబ్ది ఉత్సవాలలో రెండవ రోజు శనివారం నాడు వివిధ ఆశ్రమాల అధిపతులు శ్రీశ్రీశ్రీ శంకరానందగిరి స్వామి,వీరానంద బ్రహ్మచారి ప్రవచనములు భక్తజనులను ఆలోచింపచేసాయి. ఇదే సందర్భంగా హైదర్గూడా హైందవనగర్ కు చెందిన దాదాపు 30 మంది పురప్రముఖులకు భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది.రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్,సీఐ క్యాస్ట్రో రెడ్డి,అత్తాపూర్ సిఐ నాగేశ్వరరావులను భక్త సమాజం సన్మానించింది. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిరెడ్డి అకాల మరణం వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు..




**ఉప్పల్,మే24 (సూర్యరేఖ)** అంబేద్కర్ నగర్ దమ్మాయిగూడ వాస్తవ్యులు చిరంజీవి ఎలక సాయిరెడ్డి అకాల చెందాడు.మృతి చెంది నెలరోజులు కావడంతో నాగారం వంపుగూడలో ఉన్నటువంటి ఆదర్శ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో వదిలే అక్క బావసౌజన్య,అనిల్ రెడ్డి,లు సాయి రెడ్డి ఆత్మ శాంతి చేకూర్చాలని వందమంది వృద్ధులకి భోజనాలు ఏర్పాటు చేశారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో రాజేంద్రనగర్ బుద్వేల్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు నిర్వహించారు.అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బజారుపాలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నందు నాయక్



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే24 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీకి నిందించే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని,కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నందునాయక్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో శనివారం ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ బీటలు వారిందని,ముందు తమ పార్టీని ఎలా చక్కదిద్దుకోవాలో బీఆర్ఎస్ నాయకులు ఆలోచించుకోవడం మానివేసి కాంగ్రెస్ తప్పులు వెతకడంలో భూతద్దం పెట్టి చూడడం సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ బీటలు వారి కెసిఆర్ కుటుంబం నాలుగు దిక్కుల ప్రవహిస్తుందని ముందు మీ ఇంటిని చక్కదిద్దుకున్నాక కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడాలని,అప్పటివరకు మీకు కాంగ్రెస్ పార్టీపై నిందలు వేసే అర్హత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదన్నారు.మీరు చేసిన అక్రమ అప్పులు తీర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలను సరిగా అమలు చేయలేకపోతుందని,ఓవైపు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు బడ్జెట్ ఇవ్వకుండా మా పథకాలను అడ్డుకుంటున్నారని అటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నటువంటి రాష్ట్రాలలో మేము చెప్పిన పథకాలన్నీ అమలు చేసి ఉండేవాళ్ళమన్నారు.కొన్ని పార్టీలు మా పథకాలను అడ్డుకొని కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్నారని,త్వరలో ఏర్పడే కేంద్రం,రాష్ట్రంలో గ్రామాలలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అప్పుడు చెప్పిన పథకాల కంటే ఎక్కువ పథకాలను మేము అమలు చేసి చూపిస్తామని,బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయమని తెలిపారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయకుండా కాళేశ్వరం బీటలు వారి నట్టు మీ పార్టీ బీటలు వారుతుందని,ముందు తమ పార్టీని చక్కదిద్దుకునే పనిలో ఉంటే బాగుంటదని ఆయన సలహా ఇచ్చారు.

# మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ లోని రాఫా ప్రకృతి వైద్యం అండ్ యోగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మానవ సేవనే మాధవ సేవా లక్ష్యంతో పేదలకు ఉచిత సేవా అందించే ఉదేశ్యంతో ఇలాంటి క్యాంపు ఏర్పాటు చేయడం చాలా సంతోషగా ఉందన్నారు.ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ట్రస్ట్ సభ్యులు,స్థానిక నాయకులు ఉన్నారు.

## ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ ముగింపు




**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపును పురస్కరించుకొని కోర్స్ డైరెక్టర్,ఎంఈఓ శంకర్ రాథోడ్ శిక్షణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారిని సన్మానించా రు.శిక్షణ కార్యక్రమాన్ని గురించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ. శిక్షణలోని అంశాలను పాఠశాల స్థాయికి తీసుకు వెళ్లి ఉత్తమ ఫలితాలను సాధిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఆర్పీలు వ్యవహరించిన శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి మహేశ్వర్ మహేష్ మహేష్ రోహిణి సంతోషి అనిల్ శిక్షణకు సంబంధించిన అంశాలను చక్కగా వివరించినందుకు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అభినందించారు.

# బంజారాహిల్స్ లో బెల్లెజా పోటీ సీజన్ 2 ఘనంగా ప్రారంభం




**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** అందం ఆత్మవిశ్వాసం ప్రతిభకు వేదికగా నిలిచే ప్రతిష్టాత్మక బెల్లెజా పోటీ సీజన్ 2 అధికారికంగా ప్రారంభమైంది.మహిళా సాధికారత,ఫ్యాషన్‌ను ప్రోత్సహించడమే లక్ష్యంగా వీ2వీ ఈవెంట్స్ మీడియా వ్యవస్థాపకురాలు,సీఈఓ వందన దాసరి ఈ పోటీని నిర్వహిస్తున్నారు.హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యవస్థాపకురాలు,సాంస్కృతిక న్యాయవాది అయిన వందన దాసరి,దక్షిణాదిలో మహిళలకు అద్భుతమైన అవకాశాలను కల్పిస్తున్నారు.ఈ పోటీకి జాతీయ షో-కోచ్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ సుధా జైన్ సృజనాత్మక రూపకల్పన చేశారు.అందం,ఆత్మవిశ్వాసం,ప్రతిభ ద్వారా మహిళలను శక్తివంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా చేనేతను ప్రోత్సహించడంలో డాక్టర్ సుధా జైన్ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సీజన్‌లో మిస్స,మిసెస్ విభాగాలలో అసాధారణ మహిళలను వెలికితీయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.వారికి తమ నైపుణ్యాలు, వ్యక్తిత్వాలను ప్రదర్శించడానికి ఒక ఉన్నతమైన వేదికను అందించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నిపుణులు,శిక్షకులు పాల్గొని,గ్రాండ్ ఫినాలేకు ముందు ఫైనలిస్టులకు మెంటారింగ్, శిక్షణ అందిస్తారు.ఈ గ్రాండ్ ఫినాలే ఆగస్టు 10,



2025న తాత్కాలికంగా షెడ్యూల్ చేయబడింది. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ మహిళా వింగ్ అధ్యక్షురాలు పట్లోల రూప రెడ్డి,ప్రముఖ డబ్బింగ్ వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్, శాస్త్రీయ కర్ణాటక గాయని శ్రీవల్లి దేవసేన,ఈ-మ్యాగజైన్ భాగస్వామి డీ-ఆర్టిస్ట్ ఆర్టిఫెక్స్ నిర్వాహక కమిటీని అభినందించా రు.ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ నుండి లభించిన విస్తృత మద్దతు,పోటీ యొక్క సమగ్ర స్ఫూర్తిని ఇది ప్రతిబింబిస్తుంది.నేటి ప్రారంభోత్స వానికి ఏఏఎంసీఎస్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు,సీఈఓ కార్తీక్ తో పాటు బెల్లెజా పోటీ సీజన్ 1 విజేతలు హాజరయ్యారు. బెల్లెజా పోటీ బలం,గాంభీర్యం,అవకాశాలకు ప్రతీకగా నిలుస్తుందని,పాల్గొనే వారందరికీ ఇది ఒక స్ఫూర్తిదాయకమైన ప్రయాణం అవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే24(సూర్యరేఖ)** ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లబాల్ రెడ్డి ఆధ్వర్యములో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.శనివారం ముస్తాబాద్ మండలానికి వచ్చిన22 చెక్కుల ద్వారా తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల రూపాయలతో పేద,మధ్య తరగతి వారు లబ్దిపొందరన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెలరాజు,ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్,సడిమెల బాలయ్య,బాబు,దొనుకుల కొండయ్య తుపాకుల శ్రీనివాస్ మామిండ్ల ఆంజనేయులు యాగండ్ల మల్లేశం,షాధుల్ పాప,పుల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

### నల్లా కనెక్షన్ కు మోటర్ పెడితే క్రిమినల్ కేస్..



**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** మంచినీటి సరఫరా కనెక్షన్ కు ఎవరైనా మోటార్ పెట్టి నీటిని తోడితే కేసులు నమోదు చేస్తామని జలమండలి రాజేంద్రనగర్ డివిజన్ హైదర్ గూడ సెక్షన్ మేనేజర్ శ్రావ్యరెడ్డి హెచ్చరించారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి న్యూ ఫ్రెండ్స్ కాలనీ ఫేస్-2లో అక్రమంగా మంచినీటి కనెక్షన్ కు మోటార్ పెట్టి నీటిని తోడుతున్న వినియోగదారుడు మోటార్ ను సీజ్ చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ శ్రావ్య రెడ్డి మాట్లాడుతూ... మోటార్ పెట్టడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు నీటి సరఫరా సక్రమంగా జరగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకోసం ప్రజలు ఆలోచించాలని సూచించారు.అక్రమంగా మోటర్ పెడితే విజిలెన్స్ విభాగం కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు.ఈ దాడుల్లో జోనల్ ఇన్స్పెక్టర్ జావిద్,రెవెన్యూ విభాగం సిబ్బంది మహేష్ సింగ్,లైన్ మాన్ పెంటారెడ్డి కేశవ్,మల్లేష్ తదితరులు ఉన్నారు.

### ఉరివేసుకుని యువతి బలవన్మరణం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే24(సూర్యరేఖ)** పాలీసెట్ లో సరైన ర్యాంక్ రాక మనస్తాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం ముస్తాబాద్ కి చెందిన గూడ శ్రీనివాస్ రెడ్డి,స్రవంతి,ల కుమార్తె గూడ స్నేహిత(16)ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న ఆమె ఇటీవలే పాలీసెట్ ప్రవేశ పరీక్ష రాసింది.శనివారం విడుదలైన పాలిసెట్ పరీక్ష ఫలితాల్లో సరైన ర్యాంక్ రాలేదని మనస్తాపానికి గురైన స్నేహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.స్నేహిత మరణం తో కుటుంబీకులు స్థానికుల రోదనలు మిన్నంటాయి.





## సందీప్ స్కెచ్ మామూలుగా లేదు..

# స్పిరిట్ కోసం యానిమల్ హీరోయిన్‌ని పట్టుకొచ్చాడుగా..!




డార్లింగ్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. దాదాపు అరడజను సినిమాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. అయితే వీటన్నింటిలో కూడా అందరిలో ఆసక్తి పెంచుతున్న చిత్రం స్పిరిట్. ఇంకా షూటింగ్ కూడా స్టార్ట్ కాలేదు కానీ.. స్పిరిట్ గురించి ఓ రేంజ్‌లో చర్చలు జరుగుతున్నాయి. గతేడాది రిలీజైన కల్కి అరివీర భయంకర హిట్టు కొట్టడంతో.. ప్రభాస్ తర్వాత సినిమాలపై ఓ రేంజ్‌లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయ్యాక నాగ్ అశ్విన్ తో కల్కి %–% 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయనున్నట్టు సమాచారం స్పిరిట్ చిత్రాన్ని సందీప్ ఏ జానర్‌లో తెరకెక్కిస్తాడా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇందులో హీరోయిన్‌గా దీపిక పదుకొణేని ఎంపిక చేసినట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే దీపికా కండీషన్స్ తట్టుకోలేక ఆమె స్థానంలో యానిమల్ హీరోయిన్‌ని ఎంపిక చేశాడు సందీప్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్?లో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్?గా నటించనున్నట్లు సందీప్ శనివారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్?కు హీరోయిన్ విషయంలో క్లారిటీ వచ్చేసింది. అయితే స్పిరిట్ సినిమాకు సంబంధించి అఫీషియల్?గా ఒక అనౌన్మెంట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. స్పిరిట్ అనేది ఇప్పుడు మనకు సింపుల్ వర్డ్‌లా అనిపిస్తుంది కానీ.. ఒక్క సారి సినిమా స్టార్ట్ అయ్యాక టైటిల్‌కు జస్టిఫికేషన్ అనిపిస్తుందని సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడం చూశాం. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా సందీప్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాని దాదాపు 9 భాషల్లో తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తుంది. తాజాగా చిత్రంలో కథానాయిక త్రిప్తి డిమ్రీ అని అనౌన్స్ చేస్తూ ఆమె పేరును తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ రాశారు. అంటే ఈ సినిమాని ఆ భాషలన్నింటిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ రేంజ్ ఎక్కడికో వెళ్లడం ఖాయం.

# విశాల్ ప్రియురాలి కొత్త సినిమా.. ట్రైలర్‌లో దుమ్మురేపిందిగా

సాయి ధన్సిక పేరు ఇప్పుడు సౌత్ ఇండియా చిత్రపరిశ్రమలో బాగా వైరల్ అవుతుంది. నటుడు విశాల్‌తో ఆమె ప్రేమలో ఉండటమే ఇందుకు కారణం. తాజాగా వారిద్దరూ అధికారికంగా తమ ప్రేమ విషయాన్ని ప్రకటించారు. అయితే, తాజాగా సాయి ధన్సిక నటించిన కొత్త సినిమా 'యోగి డా' నుంచి ట్రైలర్ విడుదలైంది. గౌతమ్ కృష్ణ దర్శకత్వం వహించిన యాక్షన్ తమిళ చిత్రంలో సాయాజీ షిండే, కబీర్ దుహాన్ సింగ్ నటించారు. శ్రీ మోనికా సినీ ఫిల్మ్స్ బ్యానర్‌పై వి సెంథిల్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ షేర్ చేసింది. భారీ యాక్షన్ సిన్స్‌లో పోలీస్ ఆఫీసర్‌గా సాయి ధన్సిక దుమ్మురేపింది. ఈ సినిమా కోసం డూప్ లేకుండానే రియల్‌గా ఆమె స్టంట్స్ చేశారట. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన కబాలి మూవీతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది ధన్సిక.. అందులో ఆయన కూతురు (యోగి) పాత్రలో మెప్పించింది. ఇప్పుడు 'యోగి డా' టైటిల్‌తో తనే ప్రధాన పాత్రలో నటించింది. త్వరలో ఈ మూవీ విడుదల కానుంది.




# వరుణ్ తేజ్ - మేర్లపాక గాంధీ ప్రాజెక్ట్ తొలి షెడ్యూల్ పూర్తి!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హారర్–కామెడీ సినిమా నుంచి తాజా అప్‌డేట్ వచ్చింది. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తొలి షెడ్యూల్ అనంతపురంలో విజయవంతంగా పూర్తయినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అనంతపురంలో జరిగిన ఈ షెడ్యూల్‌లో చిత్రబృందం ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించింది. అంతేకాకుండా, ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఆసక్తికరమైన సన్నివేశాలను షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తైనట్లు ప్రకటించడానికి మేకర్స్ వరుణ్ తేజ్ ఉన్న ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ ఈ జూన్‌లో కొరియాలో ప్రారంభం కానుందని సమాచారం. ఇది ఒక ఇండో–కొరియన్ ప్రాజెక్ట్ కావడంతో, కొరియాలో చిత్రీకరణ కీలకమైన భాగంగా ఉంది. ఈ చిత్రంలో రితిక నాయక్ కథానాయికగా నటిస్తుండగా, సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మాణ భాగస్వామ్యంతో, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో ఈ సినిమా నిర్మితమవుతోంది. అధిక బడ్జెట్‌తో, భారీ స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. వరుణ్ తేజ్ అభిమానులతో పాటు, హారర్–కామెడీ జానర్ ఇష్టపడే ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# 'షష్టి పూర్తి' ట్రైలర్.. మంచి ప్రయత్నం

'షష్టి పూర్తి' సినిమా ట్రైలర్ తాజాగా వచ్చేసింది. మంచి కంటెంట్‌తోనే ఈ సినిమాను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. 'లేడీస్ టైలర్' సినిమాతో మెప్పించిన రాజేంద్రప్రసాద్, అర్చన సుమారు 38 ఏళ్ల తర్వాత మరోసారి వారిద్దరూ కలిసి 'షష్టి పూర్తి' మూవీలో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ మూవీని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మించారు. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు. మంచి లవ్ ట్రాక్‌తో పాటు కుటుంబ విలువలకు పెద్ద పీట వేసినట్లు ట్రైలర్‌లో చూస్తే అర్థం అవుతుంది. రాజేంద్ర ప్రసాద్, అర్చన జంటతో పాటు రూపేష్, ఆకాంక్షా సింగ్ యంగ్ జంటగా మెప్పించనున్నారు. మే 30న ఈ చిత్రం విడుదల కానుంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,